



క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 9-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## చార్జ్ అధికారులు, క్లర్క్‌లు, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ పూర్తి

**పదహారేళ్ల తర్వాత మళ్లీ చేపట్టనున్న జనగణనకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు జనగణన కీలకం కావడంతో కేంద్రం కూడా ఇప్పటికే నియమ నిబంధనలు రూపొందించింది. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఇప్పటికే శిక్షణ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణ అమలు చేయనున్నారు. మే 11 నుంచి క్షేత్రస్థాయి సమాచార సేకరణ చేయనున్నారు.**

దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో అత్యంత కీలకమైన జనగణన-2027ను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనుండటంతో జిల్లాస్థాయిలో విజయవంతంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం సర్వం సన్నద్ధమైంది. రాష్ట్రంలో జనగణనను 2027 ఫిబ్రవరి నుంచి నిర్వహించనున్న నేపథ్యంలో తొలిదశలో క్షేత్రస్థాయి సమాచార సేకరణను మే 11వ తేదీ నుంచి చేపట్టనుంది. జిల్లాలోని 427 గ్రామపంచాయతీలు, ఆరు మునిసిపాలిటీల్లోని 104 వార్డుల్లో ఇళ్ల జాబితాలను తయారుచేసి, ఆ కుటుంబాల్లోని వారి జీవనస్థితిగతులను గుర్తించే ప్రక్రియను ప్రా రంభించనున్నారు. జనగణనను విజయవంతం చేయడానికి జిల్లా ప్రధాన జనగణన తొవీధికారిగా కలెక్టర్ అనురాగ్‌జయంతి, ఆయన కు సహాయ ముఖ్య జిల్లా జనగణ న అధికారిగా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఎ.భాస్కర్‌రావు వ్యవహరించనున్నారు. వీరి ఆధ్వర్యంలో ఈ జనగణన తొలిదశ క్షేత్రస్థాయి

2లో

### జిల్లాలో 427 పంచాయతీలు.. ఆరు మునిసిపాలిటీలు

జిల్లాలో 17 మండలాల్లో 427 గ్రామపంచాయతీలు, ఆరు మునిసిపాలిటీల్లో జనగణన సర్వే జరగనుంది. వీటి పరిధిలోని గృహాలను గుర్తించేందుకు క్షేత్రస్థాయి సర్వేలో పాల్గొనే ముఖ్యమైన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల నియామకం జరగాల్సి ఉంది. ప్రతీ 800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ అవసరమని భావిస్తున్నారు. ప్రతీ ఆరుగురు ఎన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించనున్నారు. ప్రస్తుతం జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 7,70,833 జనాభా ఉండగా, అందులో మహిళలు 3,80,341 కాగా, పురుషులు 3,90,482 మంది ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 1,88,520 గృహాలుండగా, ఎఫెక్ సర్వే ప్రకారం 2.14లక్షలు ఉన్నట్లు తేలింది. ఈ గృహాల సంఖ్య పెరుగుదల ఆధారంగా జనాభాలో సైతం 20శాతం నుంచి 30 శాతం పెరిగే అవకాశాలు ఉన్నట్లు అంచనా.

## ఏసీబీకి చిక్కిన సీఐ, ఎస్సై

### నకిలీ పాస్‌పోర్టు కేసులో రూ.15లక్షలు డిమాండ్

2లో

## అనధికారిక ఇంజెక్షన్ల విక్రయం

**ఇద్దరు వ్యక్తుల అరెస్ట్**

మలక్‌పేట, ఏప్రిల్ 8: అనధికారికంగా ఇంజెక్షన్లను అధిక ధరలకు అమ్మేందుకు యత్నించిన ఇద్దరు వ్యక్తులను చాదర్‌ఘాట్ పోలీసులు అరెస్ట్‌చేశారు. చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి కథనం ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం చాదర్‌ఘాట్ ఎస్ఐ భరత్‌కుమార్ తన సిబ్బందితో కలిసి పాత మలక్‌పేటలోని వాటర్ ట్యాంక్, వాహెద్‌నగర్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టగా, యాక్టీవా వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండటాన్ని గమనించి, వారిని ఆపి తనిఖీ చేయగా, ఏడు మెఫెంటర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్లు, ఐదు సిరంజీలు, ఒక కత్తి లభించటంతో అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ ఇంజక్షన్లను తక్కువ రేటుకు కొని ఎక్కువ రేటుకు అమ్మేందుకు యత్నిస్తున్నట్లు నిందితులు తెలుపటంతో వారిపై కేసు నమోదుచేసి అరెస్ట్‌చేశారు. వారి వద్దనుంచి ఏడు మెఫెంటర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్లు, ఐదు సిరంజీలు, ఒక కత్తి, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు సరఫరాదారుడు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ భరత్‌కుమార్ తెలిపారు.



# ఏసీబీకి చిక్కిన సీఐ, ఎస్సై

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 8 : శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు నిర్వహిస్తుంటారు. అందులో నకిలీ పాస్‌పోర్టులతో పాటు అక్రమంగా డ్రగ్స్, బంగారం, వివిధ వస్తువులను తరలిస్తుంటారు. వారితో జతకడితే రూ.కోట్లు సంపాదించవచ్చు అనుకున్న శంషాబాద్ ఎయిర్‌పోర్టు అవుట్‌పోస్టు పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్సై యూకే సిద్దేశ్వర్, సీఐ సంపతి కనకయ్య ఇద్దరిని ఏసీబీ అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. ఏసీబీ రంగారెడ్డి రేజ్ డీఎస్పీ ఆనంద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నకిలీ పాస్‌పోర్టు కేసులో నిందితుడిగా ఉన్న కేరళ రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి అతడు చదువుకున్న సర్టిఫికెట్ల కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ప్రతి అదివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని అవుట్‌పోస్టు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి హాజరు ఇచ్చి పోతుంటాడు. అయితే అతడి ఛార్జీషీట్ దాఖలు చేయడంలో అలస్యం చేయడంతో పాటు అతడి కుటుంబ సభ్యులను కేసులో ఇరికించకుండా ఉండడం కోసం నిందితుడిని భయపెట్టి రూ.15లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగైతే అంతా తామే చూసుకుంటామని చెప్పారు. నిందితుడు అన్ని డబ్బులు ఇవ్వలేనని రూ.5లక్షలకు ఒప్పందం చేసుకున్నాడు. మొదటగా రూ.2 లక్షలు ఇస్తానని ఒప్పుకున్న నిందితుడు. పోలీసులు డబ్బుల కోసం పెడుతున్న ఇబ్బందులను భరించలేక ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని అవుట్‌పోస్టు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సిద్దేశ్వర్ ఆదేశాల మేరకు నిందితుడు



రూ.2లక్షలు ఎస్సై యూకే సిద్దేశ్వర్, సీఐ సంపతి కనకయ్యలకు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండ్‌గా పట్టుకున్నారు. సీఐ కనకయ్య ఇంట్లో ఏసీబీ అధికారులు దాడులు చేయగా రూ.33,97,000 ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దీంతో పాటు కొన్ని ఆస్తి పత్రాలు అభ్యమైనట్లు చెప్పారు. నింధితులను ఏసీబీ కోర్టు హాజరుపర్చినట్లు తెలిపారు.

# మద్యం మత్తు.. కారు బీభత్సం

**ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థుల దుర్మరణం**

మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన ఓ వ్యక్తి ఓ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు చనిపోయారు. పాదచారుడు తీవ్రంగా గాయపడ్డాడు. వనస్థలిపురం పోలీసులు, స్థానికుల కథనం ప్రకారంఠ నల్గొండ జిల్లా అల్వాల గ్రామానికి చెందిన కంచర్ల శివ(20), మిర్యాలగూడకు చెందిన నకిరెకంటి సందీప్ కుమార్(20) ఇంజినీరింగ్ చదువుతున్నారు. మంగళవారం రాత్రి సాగర్‌రోడ్ ఓంకార్‌నగర్‌లోని పెట్రోలు బంక్ వద్ద ద్విచక్రవాహనంపై వీరిద్దరూ ఆగి ఉన్నారు. అదే సమయంలో టీచర్స్ కాలనీలో నివాసముండే కనకాల రామ్‌కుమార్‌రెడ్డి అతడి స్నేహితుడితో కలిసి కారులో గాయత్రీనగర్ వైపు నుంచి సాగర్‌రింగ్‌రోడ్డు మీదుగా వెళ్తున్నారు.తెలంగాణ పర్యాటకం మద్యం మత్తులో ఉన్న కనకాల రామ్‌కుమార్‌రెడ్డి నిర్లక్ష్యంగా, వేగంగా కారు నడుపుతూ.. రోడ్డుపై ఆగిఉన్న శివ, సందీప్‌ను ఢీకొట్టడంతో వారిద్దరూ అక్కడికక్కడే చనిపోయారు. రోడ్డు దాటుతున్న సభావత్ శ్రీధర్‌ను కూడా కారు ఢీకొట్టడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, మృతుల కుటుంబసభ్యులు, బంధువులు బుధవారం సాయంత్రం వనస్థలిపురం పీఎస్‌ను ముట్టడించారు. నిందితుడిపై పోలీసులు అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని నినదించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ.. ఆందోళన చేస్తున్న వారికి నచ్చచెప్పారు. యువకుల మృతికి కారణమైన వ్యక్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, కోర్టులో శిక్షపడే విధంగా చేస్తామని ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరావు తెలిపారు. బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.







## యాదాద్రి భువనగిరి జిల్లా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న సట్టు శరత్ చంద్ర

**రాజాపేట, ఏప్రిల్ 08(క్రైమ్ మిర్రర్):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా చక్కటి విధులు నిర్వహిస్తున్న రాజాపేటకు చెందిన సట్టు శరత్ చంద్రను యాదాద్రి భువనగిరి జిల్లా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు ప్రకటించారు. జిల్లా వైద్యాధికారి మనోహర్ ప్రశంసాపత్రాన్ని అందజేసి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ,జిల్లా వైద్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో 5 ఏండ్ల జైలు



మాదాపూర్, ఏప్రిల్ 8: ఐదేండ్ల క్రితం హత్యాయత్నం కేసులో నిందితుడికి న్యాయ స్థానం ఐదేండ్ల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ మెహన్ కథనం ప్రకారంఠ 2023లో మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుపై పోలీసులు లోతైన దర్యాప్తు చేసి కోర్టుకు చార్జ్‌షీటును దాఖలు చేశారు. ఈ కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు నిందితుడు నేరం చేసినట్లు నిర్ధారించింది. వనస్థలిపురంలోని ప్రశాంతి నగర్‌కు చెందిన రవీందర్ కుమారుడు తిరుపతి అనురాగ్ (25), అనిరుద్‌లు మాదాపూర్‌లోని వీఎఫ్ఎక్స్ స్టూడియో అయ్యప్ప సొసైటీ పనిచేస్తున్నారు. వీరిద్దరి మధ్య ఆఫీసులో పనిచేస్తున్న సమయంలో పలుమార్లు గొడవ జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని జులై 5, 2023న రాత్రి 9:15 గంటల సమయంలో తిరుపతి అనురాగ్ ఎలాగైన అనిరుద్‌ను చంపాలనే ఉద్దేశ్యంతో మాదాపూర్‌లోని డీ మార్ట్‌లో కత్తిని కొనుగోలు చేసి వాళ్లు పనిచేసే ఆఫీసు దగ్గరలో ఉన్న టీ బ్రేవ్ దగ్గరకు వచ్చి మాట్లాడుకుందాం రా అని పిలిచి తిరుపతి అనురాగ్ కత్తితో అనురుద్ మొఖం, ఛాతీ, మెడపై పలుమార్లు దాడి చేశాడు. దీంతో అనిరుద్‌కు తీవ్ర గాయాలు కాగా తిరుపతి అనురాగ్ అక్కడి నుండి పరారయ్యాడు. స్థానికులు సమీప దవాఖానాకు తరలించి చికిత్స అందించారు. ఈ కేసులో బాధితుడి తండ్రి మధుసూదనాస్వామి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్‌హెచ్‌ఓ ఎన్.తిరుపతి కేసు దర్యాప్తును రవికిరణ్‌కు అప్పగించగా ఆధారాలను కోర్టుకు సమర్పించారు. బుధవారం కూకట్‌పల్లి 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి పావని, పీపీడీ ఉపేందర్ వాదనలు విన్న అనంతరం తిరుపతి అనురాగ్‌కు 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించింది.

# మద్యం మత్తులో అతివేగంతో కారు నడిపి ముగ్గురిని ఢీకొట్టిన కనకాల రామ్ కుమార్ రెడ్డి

- ఇద్దరు అక్కడికక్కడే మృతి, ఒకరు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు
- నిందితుడు కనకాల రామ్ కుమార్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నాము, ఇన్స్పెక్టర్ రవిబాబు



**ఎల్బీనగర్ ఏప్రిల్ 8 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** వనస్థలిపురం ఇన్స్పెక్టర్ రవిబాబు తెలిపిన వివరాల ప్రకారం, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓంకార్ నగర్ లో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ముందు డివైడర్ దగ్గర ఆగి ఉన్న ఎలక్ట్రిక్ స్కూటీ పైన ఉన్న కంచర్ల శివ హాలియా మండలం అల్వాల గ్రామానికి చెందిన వ్యక్తి, నకిరేకంటి సందీప్ కుమార్ హౌసింగ్ బోర్డ్ కాలనీ మిర్యాలగూడకు చెందిన వ్యక్తి, టీఎస్ 08 జేఎల్ 2496 హోండా సిటీ కారును మద్యం మత్తులో మంగళవారం రాత్రి 11 గంటల 30 నిమిషాలకు అతివేగముగా వచ్చి కనకాల రామ్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి స్కూటీ పై ఉన్న శివ, సందీప్ కుమార్ లను బలంగా ఢీకొట్టడంతో వారిద్దరూ అక్కడికక్కడే కాళ్ళు, చేతులకు, తలకు గాయాలు అయ్యి అధిక రక్తస్రావం కావడంతో మరణించారు. మరో వ్యక్తి పెట్రోల్ బంక్ నుంచి రోడ్డు క్రాస్ చేస్తుండగా మంచాల మండలం లోయపల్లి గ్రామానికి చెందిన సభావత్ శ్రీధర్ ను ఢీకొట్టడంతో అతనికి గాయాలు కాగా ఓంకార్ నగర్ నందు ఆగస్త్య హాస్పిటల్లో అడ్మిట్ చేయగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. టీచర్స్ కాలనీ బి.ఎస్.రెడ్డి నగర్ లో కనకాల రామ్ కుమార్ రెడ్డి ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నాము అని ఇన్స్పెక్టర్ రవిబాబు తెలిపారు. అనంతరం రెండు మృతదేహాలను ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు పోస్టుమార్టం గురించి తరలించాము అని అన్నారు.

## పల్లెపహాడు అంగన్వాడీ కేంద్రంలో సురక్షిత మాతృత్వం దినం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సురక్షిత మాతృత్వం దినోత్సవంలో భాగంగా బాలింతలకు,గర్భవతులకు హెల్త్ ఎడ్యుకేషన్,గవర్నమెంట్ ఆసుపత్రుల్లో డెలివరీ గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి మంజుల పరుశురాములు, ఏఎన్ఎం,ఆశాకార్యకర్తలు,అంగన్వాడీ టీచర్,అంగన్వాడీ ఆయా, బాలింతలు, గర్భవతులు, పిల్లలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు లస్సీ బట్టర్ మిల్క్ ప్యాకెట్లు అందజేసిన ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో గత కొద్ది రోజులుగా పట్టణ మెయిన్ రోడ్డును శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఎండ వేడిమి దృష్ట్యా ఐఎన్టీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ బుధవారం రోజున లస్సి, బట్టర్ మిల్క్ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్ మరియు వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు,కౌన్సిలర్లు ఇటీవలే స్విపింగ్ మిషన్ కొనుగోలుకు నిర్ణయించడం సంతోషకరమైన విషయమని అన్నారు.వీలైనంత త్వరగా అట్టి మిషన్ని అందుబాటులోకి తేవాలని కార్మికుల పక్షాన కోరారు.ఆలేరు పట్టణం దినదినాభివృద్ధి చెందుతుంది కావున ఆలేరు మున్సిపాలిటీకి స్విపింగ్ మిషన్ అవసరం ఉందని గుర్తించి,అట్టి మిషను కొనుగోలు చేస్తున్న ఆలేరు మున్సిపల్ పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షాఉపాధ్యక్షులను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి చెందిన తుమ్మల మురళీధర్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తుమ్మల మురళీధర్ రెడ్డిని నియమించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావుని,రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లుని,మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని , రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్యని బుధవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

- తార్నాక మర్రి కృష్ణారెడ్డి హాలులో






**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 08:** ఈనేల 18 వ తేదీన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుల విస్తృత స్థాయి సమావేశం హైదరాబాద్ తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి హాలులో జరగనున్నదనీ కావున 33 జిల్లాలోని రాష్ట్ర ఉద్యమనాయకులు హాజరుకాగలరు.విస్తృత స్థాయి సమావేశం ముఖ్య ఉద్దేశం ఉద్యమ కారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి చర్చించడం జరుగుతుంది. కావున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు హాజరుకాగలరని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల కార్యవర్గ సభ్యులు దామరోజు వీరాచారి పత్రికలకు పంపిన ప్రకటన ద్వారా మనవి చేస్తున్నారు.



## లింగ సమానత్వం-ప్రభుత్వ సంక్షేమ పథకాలపై యువత అభివృద్ధిపై అవగాహన

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఆత్మకూరు గ్రామ పంచాయతీ ఆవరణలో సంఘ బంధం-2 వారితో "నీడ్స్" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లింగ సమానత్వం-ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు యువత అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మంచి పరిసరాల విద్య అభివృద్ధి సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ మాట్లాడుతూ పురుషులు మహిళలు మరియు ఇతర లింగాల వారితో సంబంధం లేకుండా అందరికీ సమాన హక్కు బాధ్యతలు మహిళ సాధికారత వ్యవసాయం విద్యారంగాలపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు.లింగ సమానత్వ సాధనలో మహిళల పాత్ర చాలా కీలకము.పనులను స్త్రీ పురుషులు కలిసి పంచుకోవడం ద్వారా సాధించవచ్చు. విద్య ఆరోగ్యం మరియు ఇతర సామాజిక ఆర్థిక రంగాల్లో స్త్రీ పురుషులు సమాన అవకాశాలు పెంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వీబీకే పాశం శ్యామల,పి జయశ్రీ, సరిత ,మాధవి, లక్ష్మి, మంజుల,ఎన్ జ్యోతి,జె మంజుల,ఎన్ జ్యోతిలక్ష్మి, అండమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపహాడ్ గ్రామ పరిసరాల్లో ఎలుగుబంటి కలకలం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపహాడ్ గ్రామంలో బుధవారం ఉదయం 9 గంటల సమయంలో వెలుగుబంటి ఏనుగు రామ్ రెడ్డి వ్యవసాయ బావివద్ద కుంట ఉన్న(నీటిని నిల్వచేసే ప్రాంతం)కుంటలో గ్రామస్తులకు ఎలుగుబంటి కనిపించిందని ఎలుగుబంటి జనాలను చూసి పోతిరెడ్డిపల్లి గ్రామం వైపు వెళ్ళే దారిలో వెళ్లిపోయినట్లుగా చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములు కలిగిన రైతులు తెలియజేయడం జరిగింది. ఆ ప్రాంత రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారాన్ని తెలియపరిచినామని అన్నారు.







## రక్తదానం ప్రాణదానంతో సమానం

- జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్. రామారావు
- రక్తదానం చేసిన విద్యార్థులు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బి జి.ఎన్.ఆర్ కళాశాల ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ వాలింటర్లు,ఇతర విభాగాల విద్యార్థులు బుధవారం నాడు ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా.రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ రక్తదానం...ప్రాణదానంతో సమానమని అన్నారు.విద్యార్థులు సామాజిక బాధ్యత తో ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు.జిల్లా ప్రధాన ఆసుపత్రి రక్తనిధి కేంద్ర ప్రతినిధి,డా.సందీప్, మెడికల్ హెల్త్ సిబ్బంది,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద,ఎన్.సి.సి ఆఫీసర్ డా.ఓంకార్,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం.పిచ్చయ్య వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి ,డా.శ్రీనివాస్ పాల్గొన్నారు.కాగా కళాశాల ఉమెన్ సేఫ్టీ క్లబ్ ఆధ్వర్యంలో వివాహితులైన విద్యార్థినులకు సేఫ్టీ మదర్ హుడ్ గురించి డా.శ్రియ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.కార్యక్రమంలో డా.షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## నేలపట్ల గ్రామంలో యువకుడి అదృశ్యం



**చౌటుప్పల్, ఏప్రిల్ 8, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం, నేలపట్ల గ్రామంలో ఒక యువకుడు వ్యవసాయ పొలానికి వెళ్తున్నానని చెప్పి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. సీఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గత మార్చి నెలలో నేలపట్ల గ్రామానికి చెందిన డోకే రాజశేఖర్(30) మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో బుధవారం వ్యవసాయం పొలానికి వెళుతున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లి, రాత్రి అయిన రాజశేఖర్ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనతో పొలం వద్ద, ఇతర సమీప ప్రాంతాలలో ఎంత వెతికినా కనిపించకపోవడంతో డోకే రాజశేఖర్ సోదరుడు డోకే శివశంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డోకే రాజశేఖర్ కు మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారని సిఐ తెలిపారు. అదృశ్యమైన యువకుడు సుమారు 5 ఫీట్ల ఎత్తు, చామన చాయ శరీర రంగు, మెరున్ రంగు షర్టు, సిమెంట్ కలర్ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలిపినట్లు తెలిపారు. రాజశేఖర్ సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. అదృశ్యమైన యువకుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని సీఐ మన్మధ కుమార్ బుధవారం పత్రికకి ఇచ్చిన ఓ ప్రకటనలో కోరారు.

# సురక్షిత మాతృత్వంపై అవగాహన పెంచాలి: కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

- గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అవసరం
- హెచ్‌పీవీ టీకాతో గర్భాశయ క్యాన్సర్ నివారణ
- సాధారణ ప్రసవాలకు ప్రోత్సాహం శిశు మరణాలు తగ్గింపు లక్ష్యం



**క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 8 రంగారెడ్డి ప్రతినిధి:** గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల్లో భాగంగా, బుధవారం ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ, పూర్వకాలంలో ఉన్న శారీరక శ్రమ ప్రస్తుతం తగ్గిపోయిందని, మారుతున్న జీవనశైలితో పాటు మానసిక ఒత్తిడి పెరగడం వల్ల చిన్న వయస్సులోనే అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. "సంపద కంటే ఆరోగ్యం ముఖ్యము ఆరోగ్యమే మహాభాగ్యం" అని ఆయన పేర్కొన్నారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవడంతో పాటు ఆశా వర్కర్ల సహకారంతో నిరంతర వైద్య సేవలు పొందాలని సూచించారు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాలు ప్రస్తుతం 57 శాతం ఉన్నాయని, సాధారణ ప్రసవాలను మరింత ప్రోత్సహించి శిశు మరణాలను తగ్గించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భధారణ నుండి ప్రసవం వరకు అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపిస్తున్న డ్రగ్స్ సంస్కృతిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు సూచించారు. అనంతరం హెచ్‌పీవీ టీకా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, టీకా తీసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ˎబఋఖఅ ˏఘజూఅశ్రీశ్రీశీఖజఅతీబం వల్ల వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను నివారించడంలో ఈ వ్యాక్సిన్ ఉపయోగకరమని చెప్పారు. ముఖ్యంగా 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు ఇది ఎంతో అవసరమని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన సురక్షిత టీకా అని వివరించారు. జిల్లాలో మాతృ మరణాలు గణనీయంగా తగ్గాయని, హెచ్‌పీవీ టీకాను 22 కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకువచ్చామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదం, పీడీ డీఆర్‌డీఓ, సీడీపీఓ శ్రీలత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాధిక, డాక్టర్ పూనం, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వైద్యాధికారులు డాక్టర్ మోహన్, డాక్టర్ రాజలక్ష్మి, డాక్టర్ సంతోషి, డెమో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో అదనపు జిల్లా న్యాయస్థానంను ఏర్పాటు చేయాలి

- బారసోసియేషన్ అధ్యక్షులు తాడూరు పరమేష్




**చౌటుప్పల్, ఏప్రిల్ 8, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్లో అదనపు జిల్లా న్యాయస్థానం ఏర్పాటు చేయాలని చౌటుప్పల్ బారసోసియేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కోర్టు ముందు బుధవారం న్యాయవాదులు ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా బారసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్ మాట్లాడుతూ... యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండవ రెవిన్యూ డివిజన్ చౌటుప్పల్ అనీ ఏసీపి కార్యాలయం,మున్సిపాలిటీ కేంద్రం జాతీయ రహదారి పై ఉన్న ప్రాంతం కాబట్టి చౌటుప్పల్ లో అదనపు జిల్లా న్యాయస్థానం ఏర్పాటు చేసి కక్షిదారులకు మరింత చేరువలో న్యాయవ్యవస్థ ఉండాలని అన్నారు. అదనపు జిల్లా న్యాయస్థానంని చౌటుప్పల్ ఏర్పాటు చేయడం వల్ల కక్షిదారులకు, న్యాయవాదులకు, అధికారులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపినారు. రామన్నపేటలో అదనపు జిల్లా న్యాయస్థానం ని ఏర్పాటు చేస్తూనా నిర్ణయాన్ని ఒక ఉపసంహరించుకోవాలని అన్నారు. 60% కేసులు ఉన్న చౌటుప్పల్ జురడిక్షనీ కాదని 40% కేసులు ఉన్నటువంటి రామన్నపేట లో అదనపు జిల్లా న్యాయస్థానం ఏర్పాటు చేయడం వల్ల చౌటుప్పల్ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని వాపోయారు. మూడు రోజులపాటు కోర్టును బాయికాట్ చేస్తున్నామని తెలిపినారు. చౌటుప్పల్ లో అదనపు జిల్లా కోర్టు ను ఏర్పాటు చేసే వరకు పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ ఉపాధ్యక్షులు పిట్టల బిక్షమయ్య, సహాయ కార్యదర్శి మక్తాల నరసింహ, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ దేశ గోని శ్రీశైలం, ఎగ్జిట్ కమిటీ సభ్యులు ఎండి ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, ముత్యాల సత్తిరెడ్డి,బడుగు శ్రీకాంత్, జిల్లా రమేష్, జక్కర్తి శేఖర్, అవ్వరు చేతన్, పాల పరమేష్, భరత్, సుర్వి విజయ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్, ఏప్రిల్ 08, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మాజీ ముస్తదారీ ఉప్మాగుల వెంకటయ్య గౌడ్ ని సన్మానించి,వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వైద్య ఖర్చులకోసం 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్,ప్రధాన కార్యదర్శి తోర్పునూరి వెంకటేష్ గౌడ్, బత్తుల లక్ష్మయ్య గౌడ్, చెవ్వగొని వెంకటేష్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, తోర్పు నూరిమల్లేష్ గౌడ్,ఉప్మాగుల శ్రీశైలం గౌడ్, పాలకుర్ల స్వామి గౌడ్, మారుపాకల సైదులు గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, తోర్పునూరి చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 08,క్రైమ్ మిర్రర్ :** అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహణ, అందిస్తున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో మొత్తం ఎంతమంది పిల్లలు నమోదు అయ్యారని , ప్రతి రోజు పిల్లలు ఎంత మంది అంగన్వాడీ కేంద్రానికి వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ప్రతిరోజు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు వడ్డించిన భోజనాన్ని స్వయంగా పరిశీలించి, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో తనిఖీ చేశారు. ఆహారం తయారీలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. చిన్నారులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రోజువారీగా పిల్లలకు నిర్వహించే విద్యా, వినోద కార్యక్రమాలు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో స్వయంగా మాట్లాడి, ఏబీసీడీలు చెప్పించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించారు. గర్భిణీలు, బాలింతలకు అందించే సేవలు కూడా సక్రమంగా ఉండాలని, వారికి అవసరమైన పోషకాహారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ ట్రస్ట్ చే ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్, ఏప్రిల్ 08, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ లోని రాజీవ్ ట్రస్ట్ భవన్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవ రెడ్డి సహకారంతో రాజీవ్ ట్రస్ట్ భవన్ ముఖ్యులు ఎంఏ ఖయ్యూం, నల్ల నరసింహ ల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రం బంగారుగడ్డలోని పొట్టి పల్లి శివకుమార్ కి బ్రెయిన్ స్ట్రోక్, పెరాలసిస్ తో అనారోగ్యానికి గురై ఇబ్బంది పడుతున్న విషయాన్ని బంగారుగడ్డ మాజీ వార్డ్ మెంబర్ ఎస్.కె . జానీ బాబు ద్వారా తెలుసుకొని బుధవారం వారి కుటుంబానికి 15,000/- రూపాయలను అందించారు. ఈ సందర్భంగా ఎంఏ ఖయ్యూం మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కార్యకర్తలకు రాజీవ్ ట్రస్ట్ భవన్ ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ చినరసూల్,ఎర్రబోతు దయాకర్ రెడ్డి, మోగుదాల రాములు గౌడ్ లు పాల్గొన్నారు.



## షాహిద్ భగత్ సింగ్,బట్కేశ్వర్ దత్తుల అమరత్వం స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం... ఐ ఎఫ్ టి యు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** దేశ కార్మిక వర్గ చరిత్రలో ఏప్రిల్ 8 కి ఒక చారిత్రక ప్రాధాన్యత ఉందని ఆ స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై రాష్ట్ర కార్మిక వర్గం పోరాడాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి జడ్పీ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు షేక్ సుభాహన్ అధ్యక్షతనజరిగిన సభలో ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ 97 సంవత్సరాల క్రితం బ్రిటిష్ వలస పాలకులు మన దేశ కార్మిక వర్గం హక్కులను నిరాకరిస్తూ వారి ప్రయోజనాలను దెబ్బతీసే కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చిన సందర్భంలో కార్మిక వ్యతిరేక ఆ నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని కార్మిక వర్గం పోరాడుతున్నప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వం పెడచెవున పెడుతూ చెవిటితనాన్ని ప్రదర్శిస్తున్న నేపథ్యంలో 1929 ఏప్రిల్ 8న కార్మిక వర్గ సంక్షేమాన్ని వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కార్మికుల హక్కులను హరించే కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవడానికి మేము చెప్పేది ఇప్పటికైనా వినండి అంటూ నాటి బ్రిటిష్ ఇండియా పార్లమెంటులో పొగ బాంబులు విసిరి నిరసన తెలిపిన రోజు అని ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి సర్కార్ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు వాటికి సజీవ సాక్షాలైన లేబర్ కోడ్స్ ను రూపొందించడం నాటి పరిస్థితికి అద్దం పడుతుందని తెలిపారు. కార్మికుల శ్రమ శక్తిని కారు చౌకగా దోచిపెట్టడానికి ఈ దేశ సంపదను సమస్త వనరులను లూటీ చేసుకోవడానికి చట్టబద్ధ అవకాశాలు కల్పించడమే లేబర్ కోడ్స్ ఉద్దేశమని వివరించారు. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చాయని




కేంద్రలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రకటించడం దుర్మార్గమని లేబర్ కోట్స్ అమల్లోకి రావడం వలన కార్మికులు సంఘాలు పెట్టుకుని హక్కును సమ్మెలు చేసే హక్కును కనీస వేతనాలను సమాన పనికి సమాన వేతనాలు పొందె హక్కును 8 గంటల పని దినపు హక్కును కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ రద్దయ్యేంతవరకు షాహిద్ భగత్ సింగ్ బట్కేసర్ దత్తుల అమరత్వం స్ఫూర్తితో ఐ ఎఫ్ టి యు పోరాడుతుందని ఆ ప్రక్రియలో భాగమే ఈ ఏప్రిల్ 8న దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అన్ని జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయని రానున్న కాలంలో కూడా ఇతర కార్మిక సంఘాలతో విశాల ఐక్య కార్యాచరణ ఏర్పరచుకొని ఒక బలమైన కార్మికుల నిర్మాణానికి ఐ యఫ్ టి యు కృషి చేస్తుందని తెలిపారు అందుకోసం జరిగే కృషిలో కార్మిక వర్గం భాగస్వామ్యం కావాలని కార్మికులకు ఎం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు అనుబంధ సంఘాలైన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు,పటేల్ హమాలి సంఘం నాయకులు గౌని మోహన్ రావు,నాయకులు జాన్ రెడ్డి,సైదారావు,సైదులు, డి మార్ట్ రాజు,ఎల్ క్రాంతి,లింగయ్య, వేణు సురేష్ బాబు,స్టాలిన్,నరసింహ నాని తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎన్.జి గ్యాస్ సరఫరా అందించేందుకు చర్యలు చేపట్టాలి

**భువనగిరి, బీబీనగర్, చౌటుప్పల్, వలిగొండ మండలాల గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 8, క్రైమ్ మిర్రర్ :** భువనగిరి,బీబీనగర్, చౌటుప్పల్ వలిగొండ మండలాలకు మెగా పిఎన్జి పైపు లైన్ ద్వారా గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా అదించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ లో మండాలలో పి.ఎన్.జి పైపు లైన్ ద్వారా గ్యాస్ ఏర్పాటుకు సంబదించిన సమావేశం లో జిల్లారెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, అడిషనల్ ఎస్పీ లక్ష్మినారాయణ సంబంధిత శాఖల అధికారులతో పిఎన్జి అమలుపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. యాదాద్రి జిల్లాలో నాలుగు మండలాలకు మెగా గ్యాస్ పైప్ లైన్ ద్వారా గృహ వినియోగదారులకు సురక్షితంగా, నిరంతరంగా పిఎన్జి సరఫరా అందించేందుకు చేపడుతున్న పైపులైన్ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మెగా పిఎన్జి పైపులైన్ ఏర్పాటు పనులు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగాలని సూచించారు. పనులు వేగవంతంగా పూర్తి



కావడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ, మున్సిపల్, గ్రామపంచాయతీ శాఖలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని తెలిపారు. మెగా గ్యాస్ పైపులైన్ పనుల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెగా గ్యాస్ మెయిన్ పైప్ లైన్ ద్వారా వచ్చే గ్రామాలకు రోడ్ల తవ్వకాలు, డ్రైనేజీ,మరమ్మత్తుల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పనులు చేపట్టాలని అన్నారు. పనులు పూర్తి అయ్యేలా ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. పైపు లైన్ ద్వారా ప్రజలకు సురక్షిత గ్యాస్ సరఫరా అందించడంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో భువనగిరి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి , మెగా సిటీ గ్యాస్ రిప్రజెంటేటివ్ రమేష్, వంశీ,జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,తహశీల్దార్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు పోషకాలకు నిలయాలు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** అంగన్వాడీ కేంద్రాలు గర్భిణి బాలింతలు 6 సంవత్సరాల లోపు పిల్లలకు అందించే సేవలు మరవలేనివని నూతనకల్ గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యమైన సమాజం ఏర్పడడానికి అంగన్వాడి కేంద్రాలు దోహదం చేస్తున్నాయని తెలిపారు. అంగన్వాడి సూపర్వైజర్ కె.సూర్యకళ మాట్లాడుతూ 3 నుండి 6 సంవత్సరాల పిల్లలందరినీ తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలకు పంపించి పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసేలా చూడాలని కోరారు. అంగన్వాడిలో ఆటపాటలతో అభినయ గేయాలు, ఫ్లాష్ కార్డ్స్, లెర్నింగ్ మెటీరియల్ తో పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఏనాటి కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్లు రఫీయా,నాగలక్ష్మి, రహీమా,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి వ్యాఖ్యలు అర్ధ రహితం

- 6 గ్యారంటీల అమలు చేసి మాట్లాడాలి.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపెల్లి :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవిక మిషన్ గ్రామీణ్ అని పేరు మార్చి ఉపాధి కూలీల పాలిట శాపంగా మార్చారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు అర్ధ రహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణలో నిర్మిస్తున్న రెండు పడకల ఇళ్లకు ఇందిరమ్మ పేరు ఎందుకు పెట్టారని అసలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఇందిరమ్మకు ఏమి సంబంధమని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బస్టాండ్ లలో గ్రామ కూడల్లలో నిర్మించిన మరుగుదొడ్లను కూడా వదిలిపెట్టకుండా ఇందిరమ్మ రాజీవ్ గాంధీ పేర్లు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి బిజెపిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. గాంధీ పేరు తొలగించి గాంధీజీని మరోసారి హత్య చేయాలని బిజెపి చూస్తుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన గాంధీలు అందరూ నకిలీ గాంధీ లేనని అసలైన గాంధీల పేరు చెప్పుకోనిదే కాంగ్రెస్ పార్టీకి పూట గడవని పరిస్థితిలో ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ప్రజాస్వామ్య బద్ధంగా పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి మెజార్టీ ఎంపీల అభిప్రాయం మేరకు పథకం పేరు మార్చిందని విధివిధాలను మరింత మెరుగుపరిచిన విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఈ పథకం విషయంలో కేంద్రం రాష్ట్రాలపై ఎలాంటి భారం నెట్టడం లేదని పాత విధానాన్నే కఠినంగా అమలు చేస్తూ ప్రజలకు చెందాల్సిన డబ్బులకు జవాబుదారితనం మరియు పథకంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనకు మార్పులు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. ఉపాధి కూలీల పని దినాలు గతంలో 100 రోజులు ఉంటే ప్రస్తుతం 125 రోజులకు పెంచిందని ఉపాధి హామీ కూలీల వేతనాన్ని కూడా పెంచిందని ఇట్టి వేతనాలను నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. నకిలీ జాబ్ కార్డుల ఏరివేత పనికి హాజరు కాకున్నా రికార్డుల్లో హాజరైనట్లు నమోదు చేయడం మొదలగు విషయాలను నిరోధించడం మరియు నూటికి నూరు శాతం డిజిటలైజేషన్ ఆధార్ సీడింగ్ జియో ట్యాగింగ్ ఎన్ ఎం ఎస్ ఎస్ యాప్ డిబిటి నిధుల పర్యవేక్షణపై పనుల ఎంపికలో మార్పు సోషల్ ఆడిట్ లాంటివి గ్రామసభల ముందు జవాబుదారితనంగా ఉండడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేస్తే స్కాములు చేసి కమిషన్లు దొబ్బిన కాంగ్రెస్ పార్టీ గగ్గోలు పెడుతుందని ఇది కాంగ్రెస్ నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా తెలంగాణ ప్రజల పట్ల ప్రేమ ఉన్నట్లయితే 6 గ్యారంటీలో అమలు చేసి మాట్లాడాలని అన్నారు.ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్, జిల్లా నాయకులు కట్ట మహేష్, నాయకులు సింహాచలం సత్యనారాయణ,ప్రశాంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు..

# బాల్య వివాహాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి




- టి జి ఎస్ సి పి సి ఆర్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి

ఈ రోజు తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (టి జి ఎస్ సి పి సి ఆర్ ) చైర్‌పర్సన్ శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి గారు మరియు కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం మండలంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు మరియు ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి వేల్పుల విజేత అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల విద్య హక్కు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ స్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు (వి సి పి సి) మరింత చురుకుగా పనిచేసి, బాలల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి వేల్పుల విజేత మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలోనే రఘునాథపాలెం మండలాన్ని బాల్య వివాహ రహిత మండలంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. దీనికి స్పందించిన సర్పంచులు కూడా తమ సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ, గ్రామ స్థాయిలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ జిల్లా లోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను పటిష్ఠం గా బాలల రక్షణ కోసం పనిచేసేలా, బాలల హక్కులను తెలియచేసేలా ప్రణాళికా బద్ధం గా ముందుకు తీసుకెళ్తామని తెలియచేసారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారి శ్రీ రామారావు మాట్లాడుతూ పోలియో రహిత జిల్లా గా ఖమ్మం జిల్లా ఉందని, ఆరోగ్యమైన బాలలను తయారు చేయడం లో మా వైద్య ఆరోగ్య శాఖ పని చేస్తుందని తెలియ చేశారు. బాలల హక్కుల కమిటీ మెంబెర్ శ్రీమతి చందన మాట్లాడుతూ బాల్య వివాహలను అరికట్టాలని దాని కొరకు ప్రతి సర్పంచ్ దగ్గర బడికి వెళ్లే పిల్లలు ఎంతమంది... బడికి వెళ్ళని పిల్లలు ఎంతమంది, స్కూల్ మానివేసిన పిల్లలు ఎంతమంది అనే లెక్క తప్పకుండా ఉండాలని దాని ఆధారం గా బాలల పరిరక్షణ ప్రణాళికలు తయారుచేయాలని తెలియచేసారు..మరొక సభ్యురాలు సరిత మాట్లాడుతూ తల్లిదండ్రులు, టీచర్స్ ఎంత ముఖ్య భూమిక పోషిస్తారో, గ్రామ పెద్దలు గా సర్పంచులు కూడా పిల్లల పరిరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు జిల్లాలోని వి సి పి సి లు సమర్థవంతంగా పనిచేస్తున్నందుకు చైర్‌పర్సన్ గారు సంతృప్తి వ్యక్తం చేసి, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.

# పిండిప్రోలులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరిన రైతులు

- మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చిన పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో సమీపంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బుధవారం పరిసర ప్రాంతాలైన పాపాయిగూడెం వెదుళ్ళ,చెరువు బీచురాజుపల్లి తండా బాలాజీ నగర్ తండా రమణ తండా బలరాం తండా రైతులు ఈ విషయమై పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ నీ కలిసి పరిస్థితిని వివరించగా వారు సానుకూలంగా స్పందించి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరూ దయాకర్ రెడ్డి తో మాట్లాడి స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్



కాంగ్రెస్ మండల నాయకులు గుగ్గిళ్ళ అంబేద్కర్ పుసులూరి సురేష్ గూగులోతు వీరన్న షేక్ సైదా ఇస్లావత్ రవి జాల కిరణ్ చామకూరి సాయి రైతులు గంధసిరి శ్రీను మాలోతు ఉపేందర్ బానోతు శ్రీను గూగులోతు వెంకన్న వీరయ్య ధరావత్ ఉపేందర్ పుల్లకాని రమేష్ వెంకటేశ్వర్లు చెక్కల వీరన్న అశోక్ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనమాల క్రమద్ధీకరణ ప్రక్రియ 30 రోజుల్లో పూర్తి

- తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా కేంద్రంలో సాదాబైనామా క్రమబద్ధీకరణపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు రావడంతో బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య జీపీఓ లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశములో తహశీల్దార్ మాట్లాడుతూ.. సాదా బైనామ దరఖాస్తు పరిష్కారానికి భూభారతి చట్టం 2025 క్రింద ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు విడుదల చేసిందని దాని క్రమము అమ్మిన వ్యక్తి నుండి అఫిడవిట్ ఇవ్వాలన్న నిబంధనను మినహాయింపు ఇస్తూ కొనుగోలుదారు నుండి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని తెలిపినారు. 12 అక్టోబర్ 2020 నుండి 10 నవంబర్ 2020 మధ్యకాలంలో సాదా బైనామా ద్వారా అప్లికేషన్ పెట్టుకున్న దరఖాసురుదారుల నుండి దరఖాస్తుల సేకరించి, హక్కులు కల్పించే క్రమంలో అన్ని అర్హతలను పరిశీలించి, సమగ్ర విచారణ నివేదికలతో అట్టి సాదా బైనామా దరఖాస్తులను కార్యాలయంలో సమర్పించవలెనని ఆదేశించి నారు ఈ సాదా బైనమాల క్రమద్ధీకరణ ప్రక్రియ 30 రోజుల్లోగా పూర్తి చేయాలని భూ పరిపాలన కమిషనర్ హైదరాబాద్ ఆదేశించినట్లు తెలిపినారు ఈ సమావేశంలో నాయబ్ తాసిల్దార్ అంజలి రెడ్డి, బండి శ్రీనివాస్ మండల గిర్ద వారు రామస్వామి జిపిఓ లు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ జరిగేలా వైద్యులు కృషి చేయాలి

- జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సేఫ్ మదర్ హుడ్ కార్యక్రమం...
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు

**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 8,క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతి గర్భిణీకి సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీ జరిగేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని యాదాద్రి జిల్లా స్థానిక సంస్థల ఆదరణ కలెక్టర్ భాస్కరరావు అన్నారు.ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో హెల్త్ వీక్ డే-3 కార్యక్రమం "సేఫ్ మదర్ హుడ్ కేర్ ఫర్ మదర్, హెల్త్ ఫర్ ఎవ్రీ డే" అనే థీమ్‌తో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనైనది. జిల్లాలోని వైద్యాధికారులు, సూపర్‌వైజరీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు , నర్సింగ్ కళాశాల విద్యార్థులకు జిల్లా స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 108 మంది సిబ్బందికి శిక్షణ అందించినట్లు తెలిపారు.ఇందులో భాగంగా గర్భిణీ పరీక్షలు అవగాహన సెషన్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ నిర్వహణ సెషన్ పోషణపై అవగాహన ముఖ్యంగా రక్తహీనత (అనీమియా) నివారణ సెషన్ కుటుంబ నియంత్రణపై అవగాహన కార్యక్రమం, సంకల్ప్ ప్రోటోకాల్ వర్క్‌షాప్ మాతృ మరణాల సమీక్ష సమావేశాలు, పిసి-పి.ఎన్.డి.టి చట్టం అమలు పై డీఎసి సమావేశాలు వంటివి నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. మనోహర్, ప్రోగ్రాం అధికారి డా. యశోద , డి సి హెచ్ ఎస్ డా. చిన్న నాయక్ , గైనకాలజీ విభాగం హెచ్‌వోడి డా. ఇందిర మణి , పీడియాట్రిక్ విభాగం హెచ్‌వోడి డా. నిర్మల , తెలంగాణ వైద్య విధాన పరిషత్‌కు చెందిన గైనకాలజిస్టులు డా. జ్యోతి , డా. స్వప్న రాథోడ్, డా. శ్వేతా ప్రియాంక మరియు డా. స్వరాజ్య లక్ష్మి , అలాగే నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ పాల్గొని శిక్షణ అందించారు. ఈ కార్యక్రమాల ద్వారా




సంబంధిత అధికారులకు, వైద్య సిబ్బందికి సమగ్ర మార్గదర్శకాలు అందించబడినవి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ, ప్రసవానికి ముందు మరియు తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హై రిస్క్ కేసుల ముందస్తు గుర్తింపు మరియు సమయానుకూల చికిత్సపై విస్తృతంగా అవగాహన కల్పించబడింది. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి గర్భిణీ స్త్రీ సురక్షితంగా ప్రసవం జరగే విధంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రసవానికి సిద్ధంగా ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీని సమీపంలో ఉన్న ట్యాగ్ చేసిన ఆసుపత్రులకు అనుసంధానం చేయాలని తెలిపారు. అలాగే ప్రతి గర్భిణీకి సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీ జరిగేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. మనోహర్ మాట్లాడుతూ.... జిల్లాలోని వైద్య సిబ్బంది అందరూ నిబద్ధతతో పనిచేసి, గర్భిణీ స్త్రీలకు మరియు శిశువులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యంగా, అప్రమత్తంగా ఉన్నప్పుడే ప్రజలకు ఉత్తమ సేవలు అందించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వైద్యులు, ఏ ఎన్ ఎం ఎస్ లు , ఆశా వర్కర్లు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివేకవర్ధిని డిగ్రీ పీజీ కళాశాలలో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**మందమర్రి టౌన్ ఏప్రిల్ 08 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లాలోనే ప్రముఖ విద్యాసంస్థ వివేకవర్ధిని డిగ్రీ & పీజీ కళాశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవ వేడుకల ఈవెంట్ ను ఆట పాటలతో, డిజే స్టెప్పులతో, కేరింతల నడుమ సందడిగా బుధవారం పట్టణంలోని సాయిమిత్ర గార్డెన్స్ లో ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలన్నారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని, మనసుపెట్టి చదువుతే సునాయాసంగా లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. అలాగే పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్థకత ఉంటుందన్నారు. విద్యార్థుల లక్ష్య సాధనలో కళాశాల యాజమాన్యం నిరంతరం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చంద్రమోహన్ గౌడ్ ఉదారి మాట్లాడుతూ చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని భావించి గత 25 సంవత్సరాల క్రితం స్వర్గీయ గౌనె హన్మంతరావు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశ్యంతో స్థాపించబడిన విద్యా వ్యవస్థ, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను మా కళాశాల అందిస్తుందని, విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేవిధంగా ఉపాధ్యాయ బృందం తోడ్పాటు అందిస్తున్నామన్నారు. పట్టుదలతో చదివితే అద్భుత ఫలితాలు మీ సొంతం అవుతాయని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ సంస్కారవంతంగా పెద్దలపట్ల గౌరవం కలిగి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా




ముందుకు సాగుతూ గంజాయి లాంటి చెడు అలవాట్లకు అలవాటు వడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు పునాది ఇంటర్మీడియట్, డిగ్రీ దశ అని, అధ్యాపకుల సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. యువత డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండి, తల్లిదండ్రుల కళలను సాకారం చేసే విధంగా ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ని వెంటనే విడుదల చేసి బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండే విధంగా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు షరీనా, చైతన్య, శ్రీలేఖ, వంశీ, సతీష్, శ్రీనివాస్, రాజేష్, సమీర్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి మండల అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గాన్ని స్థానిక నాయకులు, యువకులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో రానున్న అంబేద్కర్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించే ఉద్దేశ్యంతో ఈ నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులందరి ఆమోదంతో నూతన కార్యవర్గాన్ని కింది విధంగా ఎన్నుకోవడం జరిగింది:అధ్యక్షులు: తడగొండ విజయ్ కుమార్ఉపాధ్యక్షులు: తాండ్ర కిరణ్, సంగేమ్ కళ్యాణ్ ప్రధాన కార్యదర్శి: మద్దూరి నవీన్ కార్యదర్శి: చెవులమద్ది సంతోష్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు స్థానికులు, ప్రజాప్రతినిధులు మరియు సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, రాబోయే జయంతి ఉత్సవాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి: జిఎం ఎన్ రాధాకృష్ణ

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏప్రిల్ 11వ తేదీన నిర్వహించనున్న మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని బుధవారం జిఎం ఎన్ రాధాకృష్ణ అధికారులను ఆదేశించారని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఏరియాలో జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ,డి.జి.ఎం పర్సనల్అశోక్,ఏరియా సివిల్ విభాగం ఎస్ఈ శ్రీధర్ : అడిషనల్ మేనేజర్, కే కే ఓసి పి.శ్రీధర్ గౌడ్,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ,రవి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవి, ఏఐటీయూసీ రమణ,జీ.ఎం లెవల్ స్ట్రక్చర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించి జీఎం అధికారులతో సమీక్ష సమావేశం

**మందమర్రి టౌన్ ఏప్రిల్ 08 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియా సింగరేణి గ్రీన్ పార్క్ వద్ద ఏప్రిల్ 14 న నిర్వహించే 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం అధికారులతో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా మందమర్రి సింగరేణి అంబేద్కర్ గ్రీన్ పార్కు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించాలని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ జయంతి స్థానిక సీఈఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు, సంఘం సభ్యులకు తెలిపారు., ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో



ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఎస్ఓటు జీఎం జి.ఎల్.ప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి ఝా, డి.జి.ఎం ఐఈడి కే కిరణ్ కుమార్, ఎస్సీ & ఎస్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం చౌరస్తా నూతన కమిటీ ఎన్నుకోవాలి

**గ్రామ సర్పంచ్, పాలకవర్గానికి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 08(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో నారాయణపురం గ్రామస్తుల సహకారంతో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పున:ప్రారంభమై అయి 10 సంవత్సరాలు అయ్యింది గత పది సంవత్సరాల నుండి దేవాలయ కమిటీలో నూతన సభ్యత్వాలు తీసుకోలేదు మరియు 10 సంవత్సరాలుగా ఒక్కరే అధ్యక్షులుగా ఉన్నారు. కావున గ్రామంలోని ప్రతి కులానికి, యువకులకు కమిటీలో నూతన సభ్యత్వాలు ఇచ్చి నూతన కమిటీని ఎన్నుకోవాలని గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ,ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్, వార్డు నెంబర్లు పందుల యాదగిరి గౌడ్, సూరపల్లి వెంకటేష్, సభావాత్



రఘునాయక్, బలుగూరి శివ సాగర్, కట్ల వనజ భాస్కర్ చారి, సింగం బిక్షపతి, చింతల శైలజ, సత్యనారాయణ, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ, నీళ్ళ అనిత శంకర్ కు. వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు గునిగంటి రాజు గౌడ్, ఉప్పల వెంకటేష్, మాజీ వార్డ్ నెంబర్ చిలువేరు సుజాత వెంకటేష్, ఉప్పల నాగరాజు, బానోతు కిరణ్ నాయక్, కొండ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అస్సోనిగూడెం ప్రాథమిక పాఠశాల లో వార్షికోత్సవ సంబరాలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 8, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, అస్సోనిగూడెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు బుధవారం నిర్వహించారు. ఏ.ఏ.పి.సి చైర్మన్ నక్క అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. శోభ, ఉపాధ్యాయుడు వై .అశోక్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు సరస్వతి దేవి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయురాలు ఎన్. శోభ వార్షిక నివేదికను సమర్పించారు. విద్యార్థులందరికీ గుణాత్మకమైన విద్యను అందిస్తూ ప్రభుత్వం చేపట్టే అన్ని రకాల విద్యాపరమైన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని,విద్యార్థులు వివిధ రకాల ఆట పాటలతో ప్రేక్షకులను ఆనందింపజేశారు. “సోది చెప్తామమ్మా సోది “ నాటకీకరణ ద్వారా ఎరుకల నాంచారమ్మ గా ఐదవ తరగతి విద్యార్థిని సాత్విక అభినయించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం





కల్పిస్తున్న సౌకర్యాలను గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం , ఏ.ఏ.పి.సి చైర్మన్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గతంలో ఈ పాఠశాలలో చదివిన యువతీ, యువకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. మన గ్రామంలోని బడి ఈడు కలిగిన పిల్లలంతా మన ఊరి బడిలోనే చదవాలని నాటకీకరణ విద్యార్థులు అభినయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అరకొర వసతులతోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 8: (క్రైమ్ మిర్రర్) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ 1వ వార్డు పాత పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు సమస్యల మయంగా మారాయి. కనీస సౌకర్యాలు లేకపోవడంతో లబ్ధిదారులు ఇళ్లలో నివసించేందుకు ముందుకు రావడం లేదు. ఈ పరిస్థితిని పరిశీలించేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి బుధవారం కాలనీని సందర్శించారు. వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి పర్యటించి అసంపూర్తి పనులను పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇళ్లు పూర్తికాకముందే



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు భయపడకుండా ఇళ్లలో నివసించాలని, మున్సిపాలిటీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, సీపీఐ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్, రామిడి కుమార్ పటేల్, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామి దేవాలయంలో మహా పడిపూజ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు,ఆలయ నిర్వహణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ మరియు కౌన్సిలర్లు మల్లెల సరితా శ్రీకాంత్,యాట శివ,కోమల్ల మౌనిక హరీష్,బోట్ల సంపత్, వట్టిపల్లి శ్రీనివాస్,పాము శివ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# జగిత్యాల కు కేటీఆర్.. మాజీ మంత్రి జీవన్ రెడ్డితో కీలక భేటీ!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జగిత్యాల పట్టణంలో పర్యటించనున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన జగిత్యాల పర్యటన స్థానికంగా తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా కేటీఆర్ మధ్యాహ్నం మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. వీరిద్దరి మధ్య జరగనున్న ఈ భేటీకి అత్యంత రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. మధ్యాహ్నం జరిగే ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులు, స్థానిక అంశాలపై వారు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేటీఆర్ రాక సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# ఖమ్మం నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా షేక్ బడే సాహెబ్ నియామకం





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విడుదల చేసిన ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ లో దూదేకుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ కు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారు ఈ సందర్భంగా బడే సాహెబ్ మాట్లాడుతూ నగర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డి కి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ కి డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కి కాంగ్రెస్ నాయకులందరికీ కూడా వారు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. వారికి ఇచ్చిన నగర ప్రధాన కార్యదర్శి పదవికి శక్తి వంచన లేకుండా పనిచేసే రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని షేక్ బడే సాహెబ్ తెలిపారు.